# ప్రతిభ
## గ్రూప్స్ ప్రత్యేకం

# అత్యధిక కాలం కొనసాగిన లోక్‌సభ ఏది?

## పాలిటీ

**1.** '1765-72 మధ్యకాలంలో భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన లాంటి అవినీతికరమైన, నమ్మకం కోల్పోయిన, అత్యాశ కలిగిన ప్రభుత్వం ఇప్పటి వరకూ ఈ భూమిపై లేదు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
ఎ) సర్ జార్జ్ కారెన్‌వాల్ లెవిస్
బి) సర్ వారెన్ హేస్టింగ్స్
సి) రాబర్ట్ క్లైవ్ డి) సర్ ఆర్థర్ కాటన్

**2.** ఏ చట్టం రాష్ట్రాలు లేదా ప్రావిన్స్‌లకు శాసనాధికారాలను తొలగించి, వాటిని గవర్నర్ జనరల్ కౌన్సిల్‌కు అప్పగించింది?
ఎ) 1853 చార్టర్ చట్టం బి) 1833 చార్టర్ చట్టం
సి) 1813 చార్టర్ చట్టం డి) 1793 చార్టర్ చట్టం

**3.** సైమన్ కమిషన్ 1927 నవంబరులో ఏర్పాటైంది. ఇది 1927 డిసెంబరులో ఏ నగరంలో ఆల్ పార్టీ కాన్ఫరెన్స్‌ను నిర్వహించింది?
ఎ) అహ్మదాబాద్ బి) హైదరాబాద్
సి) ఔరంగాబాద్ డి) అలహాబాద్

**4.** "అయిపోయిన కాలానికి తారీఖు వేసి ఇచ్చిన చెక్కుల లాంటివి" అని గాంధీజీ వేటిని విమర్శించారు?
ఎ) క్రిప్స్ ప్రతిపాదనలు బి) ఆగస్టు ప్రతిపాదనలు
సి) సైమన్ కమిషన్ ప్రతిపాదనలు
డి) వేవెల్ ప్రతిపాదనలు

**5.** భారత రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షులు ఎవరు?
ఎ) హెచ్.సి. ముఖర్జీ, బి.ఎన్. రావు
బి) హెచ్.సి. ముఖర్జీ, వి.టి. కృష్ణమాచారి
సి) టి.టి. కృష్ణమాచారి, బి.ఎల్. మిట్టల్
డి) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్

**6.** భారత రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ పరిషత్ అనుసరించిన ప్రధాన సూత్రం ఏది?
ఎ) సాధారణ మెజారిటీ బి) ప్రత్యేక మెజారిటీ
సి) ఏకాభిప్రాయం డి) ఎ, సి సరైనవి

**7.** భారత రాజ్యాంగంలో లౌకిక (Secular) అనే పదాన్ని ఏ నిబంధనలో చేర్చారు?
ఎ) 25 వ నిబంధన బి) 26 వ నిబంధన
సి) 29 వ నిబంధన డి) ఏదీకాదు

**8.** బ్రిటిష్- ఇండియా పాలనా కాలంలో కింది ఏ ప్రభుత్వ రంగానికి ఆధిక్యం ఉంది?
ఎ) శాసనశాఖ బి) కార్యనిర్వాహక వర్గం
సి) న్యాయశాఖ డి) అన్నీ సరైనవే

**9.** 'సమానుల్లో మాత్రమే సమానత్వం' వర్తిస్తుందని సుప్రీం కోర్టు కింది ఏ కేసులో స్పష్టం చేసింది?
ఎ) చిరంజిత్‌లాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) రాధాచరణ్ Vs ఒడిశా రాష్ట్రం కేసు
సి) సాఘీర్ అహ్మద్ Vs ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం కేసు
డి) ఇందిరా సహాని Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**10.** ప్రాథమిక హక్కులపై వ్యాఖ్యానిస్తూ "ఒక చేత్తో హక్కులు ఇస్తూ, మరో చేత్తో వాటిని హరిస్తున్నారు" అని వ్యాఖ్యానించింది ఎవరు?
ఎ) టి.టి. కృష్ణమాచారి బి) కె.టి. షా
సి) ఎం.సి. చాగ్లా డి) నసీరుద్దీన్‌షా

**11.** భారత పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకూ అత్యధిక కాలం కొనసాగిన లోక్‌సభ ఏది?
ఎ) 3 వ లోక్‌సభ బి) 4 వ లోక్‌సభ
సి) 5 వ లోక్‌సభ డి) 6 వ లోక్‌సభ

**12.** రాజ్యాంగంలోని 85 వ నిబంధన ప్రకారం లోక్‌సభ సంవత్సరానికి ఎన్ని పర్యాయాలు సమావేశం కావాల్సి ఉంటుంది?
ఎ) మూడుసార్లు బి) రెండుసార్లు
సి) నాలుగుసార్లు డి) ఒకసారి

**13.** ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో నక్షత్ర మార్కు ఉన్న, నక్షత్ర మార్కు లేని ప్రశ్నలు అడగడానికి ఎన్ని రోజుల గడువు ఉండాలి?
ఎ) 4 రోజులు బి) 3 రోజులు
సి) 7 రోజులు డి) 10 రోజులు

**14.** జాతీయ మానవహక్కుల సంఘాన్ని 'A toothless tiger' (కోరలు లేని పులి) గా వ్యాఖ్యానించింది?
ఎ) జె.ఎస్. ఖేహర్ బి) జస్టిస్ సదాశివం
సి) హెచ్.ఎల్. దత్తు డి) రంగనాథ్ మిశ్రా

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net



★ లోక్ అదాలత్‌లను ఏర్పరచిన చట్టం ఏది?
ఎ) లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం, 1987
బి) లీగల్ సర్వీసెస్ అథారిటీ సవరణ చట్టం, 1994
సి) లీగల్ సర్వీసెస్ అథారిటీ సవరణ చట్టం, 2002
డి) లీగల్ సర్వీసెస్ అథారిటీ సవరణ చట్టం, 2010

**జవాబు: ఎ**

**15.** కిందివారిలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతులు ఎవరు?
1) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
2) డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ
3) ఎం. హిదయతుల్లా 4) కృష్ణకాంత్
ఎ) 1, 2 సరైనవి బి) 1, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి

**16.** రాష్ట్రాల్లో రాజ్యాంగ అత్యవసర పరిస్థితి ప్రకటనకు కారణమైన 356 వ నిబంధనకు ఏది ఆధారం?
ఎ) అమెరికా రాజ్యాగం బి) బ్రిటిష్ రాజ్యాంగం
సి) రష్యా రాజ్యాంగం
డి) భారత ప్రభుత్వ చట్టం, 1935

**17.** కిందివాటిని జతపరచండి.

| గ్రూపు-ఎ | గ్రూపు-బి |
|---|---|
| 1) కేంద్రంలో ద్విసభా విధానం | A) భారత కౌన్సిల్ చట్టం, 1909 |
| 2) కేంద్రంలో ద్వంద్వ ప్రభుత్వం | B) భారత ప్రభుత్వ చట్టం, 1935 |
| 3) స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు | C) లార్డ్ మేయో తీర్మానం, 1870 |
| 4) స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపు | D) భారత ప్రభుత్వ చట్టం, 1919 |

ఎ) 1-A, 2-C, 3-D, 4-B
బి) 1-D, 2-B, 3-A, 4-C
సి) 1-A, 2-C, 3-B, 4-D
డి) 1-D, 2-B, 3-C, 4-A

**18.** అంబుడ్స్‌మన్ కమిటీ లేదా నిఘా కమిటీగా దేన్ని పిలుస్తారు?
ఎ) బిజినెస్ అడ్వయిజరీ కమిటీ
బి) ప్రభుత్వ ఖాతాల సంఘం
సి) విజ్ఞాపన కమిటీ డి) అంచనాల కమిటీ

**19.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.
ఎ) అంతర్‌రాష్ట్ర మండలి శాశ్వత సంస్థ.
బి) అంతర్‌రాష్ట్ర మండలిని 1990 లో ఏర్పాటు చేశారు.
సి) అంతర్‌రాష్ట్ర మండలి సంవత్సరానికి మూడుసార్లు సమావేశం కావాల్సి ఉంటుంది.
డి) అంతర్‌రాష్ట్ర మండలి సమావేశాలకు హోంశాఖ మంత్రి అధ్యక్షత వహిస్తారు.

**20.** ప్రస్తుతం దేశంలో ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాల సంఖ్య ఎంత?
ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

**21.** అంతర్‌రాష్ట్ర నదీజలాలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన ఏది?
ఎ) 263(1) బి) 271 సి) 262(1) డి) 280(1)

**22.** పోటీ సమాఖ్య లేదా కాంపిటీటివ్ ఫెడరలిజానికి సంబంధించి సరైన వాక్యం/ వాక్యాలు ఏవి?
1) కేంద్రం, రాష్ట్రాలతోనూ; రాష్ట్రాలు, కేంద్రంతోనూ పోటీపడటం
2) రాష్ట్రాలు తమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించుకోవడం
3) నీతి ఆయోగ్ ఏర్పాటు
4) రాష్ట్రాలు, జాతీయ లక్ష్యాలకు లోబడి పనిచేయవలసి ఉంటుంది
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3, 4 సరైనవి
సి) 1, 2, 3, 4 సరైనవి డి) 1, 3 సరైనవి

**23.** రాజ్యాంగంలోని ఎన్నో భాగం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురించి తెలియజేస్తుంది?
ఎ) XIII వ భాగం బి) XIV వ భాగం
సి) XV వ భాగం డి) XVI వ భాగం



రచయిత
– డాక్టర్ ఎం. భాస్కర రాజు
విషయ నిపుణులు

**24.** డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 'భారత రాజ్యాంగంలోనే అత్యంత ముఖ్యమైన అధికారి'గా ఎవరి గురించి పేర్కొన్నారు?
ఎ) భారత ఎన్నికల ప్రధాన అధికారి
బి) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్
డి) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

**25.** రాజ్యాంగంలోని 267(1) నిబంధన ప్రకారం ఆగంతుక నిధి లేదా కంటింజెన్సీ ఫండ్ ను ఏర్పాటు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) భారత రాష్ట్రపతి బి) భారత పార్లమెంట్
సి) భారత ప్రధానమంత్రి డి) లోక్‌సభ

**26.** అంతర్‌రాష్ట్ర మండలి ఏర్పాటుకు ఏ కమిటీ కారణం?
ఎ) సర్కారియా కమిషన్
బి) రాజమన్నార్ కమిటీ
సి) ఎం.ఎం. పూంచీ కమిషన్ డి) శ్రీకృష్ణ కమిటీ

**27.** రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల కోరిక మేరకు రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టం చేసే అధికారం పార్లమెంట్‌కి ఉందని తెలియజేసే నిబంధన ఏది?
ఎ) 253 వ నిబంధన బి) 252 వ నిబంధన
సి) 251 వ నిబంధన డి) 249 వ నిబంధన

**28.** 52 వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఏ షెడ్యూల్‌లో చేర్చారు?
ఎ) IX వ షెడ్యూల్ బి) X వ షెడ్యూల్
సి) XI వ షెడ్యూల్ డి) VIII వ షెడ్యూల్

**29.** భారతదేశంలో రాజకీయ పార్టీల విశిష్ట లక్షణం కానిది ఏది?
ఎ) బహు పార్టీ విధానం బి) ప్రాంతీయతత్వం
సి) జనాకర్షక శక్తిపై ఆధారపడటం
డి) పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం

**30.** కిందివాటిని జతపరచండి.

| గ్రూపు-ఎ | గ్రూపు-బి |
|---|---|
| 1) ఏఐఏడీఎంకే | A) 2012 |
| 2) శివసేన | B) 1966 |
| 3) తెలంగాణ రాష్ట్ర సమితి (TRS) | C) 1972 |
| 4) ఆమ్‌ఆద్మీ పార్టీ (AAP) | D) 2001 |

ఎ) 1-A, 2-C, 3-D, 4-B
బి) 1-A, 2-B, 3-C, 4-D
సి) 1-C, 2-B, 3-D, 4-A
డి) 1-C, 2-B, 3-A, 4-D

**31.** పార్టీ ఫిరాయింపుల చట్టం కింది ఏ సందర్భంలో వర్తించదు?
ఎ) గుర్తింపు పొందని పార్టీ నుంచి వెళ్లినప్పుడు
బి) పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా (విప్) ఓటు వేసినప్పుడు
సి) నామినేటెడ్ అభ్యర్థి 6 నెలల తర్వాత రాజకీయ పార్టీలో చేరినప్పుడు
డి) ఏదీకాదు

గ్రూప్స్ స్టడీ మెటీరియల్ కోసం చూడండి...
www.eenadupratibha.net

**32.** జస్టిస్ బి.ఎన్. శ్రీకృష్ణ ఛైర్మన్‌గా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌ను పరిశీలించి, సిఫారసులు చేయడానికి ముగ్గురు సభ్యులు, ఒక కార్యదర్శితో కూడిన కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. దీన్ని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
ఎ) 2013 బి) 2012 సి) 2011 డి) 2010

**33.** గూర్ఖాలాండ్ ఉద్యమం ఏ రాష్ట్రంలో జరుగుతోంది?
ఎ) సిక్కిం బి) నాగాలాండ్
సి) పశ్చిమ్ బంగ డి) అసోం

**34.** భారత సమైక్యతకు ఆటంకం లేదా ఆటంకాలుగా పేర్కొనదగింది/ పేర్కొనదగినవి ఏవి?
ఎ) మతోన్మాదం బి) ఉగ్రవాదం
సి) వేర్పాటువాదం డి) పైవన్నీ

**35.** అత్యధిక అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్న ప్రధాని ఎవరు?
ఎ) శ్రీమతి ఇందిరాగాంధీ
బి) ఎ.బి. వాజ్‌పేయీ
సి) పి.వి. నరసింహారావు
డి) వి.పి. సింగ్



**36.** రాజ్యాంగ దినోత్సవాన్ని ఏ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు?
ఎ) హోంశాఖ
బి) సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ
సి) న్యాయశాఖ
డి) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ

**37.** కిందివాటిలో సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చే అంశం ఏది?
ఎ) వ్యక్తి ప్రాణాలకు హాని కలిగించే సమాచారం
బి) అంతిమ నిర్ణయం వెలువడని కేబినెట్ సంబంధిత పేపర్లు
సి) దేశ ఆర్థిక, శాస్త్రీయ ప్రయోజనాలు ఉన్న సమాచారం
డి) ప్రభుత్వ సాయం పొందే ప్రభుత్వేతర సంస్థలు (NGOs)

**38.** గ్రామ పంచాయతీల్లో ఏ వర్గానికి వారి జనాభా మేరకు రిజర్వేషన్లను కల్పిస్తారు?
1) షెడ్యూల్డ్ కులాలు 2) షెడ్యూల్డ్ తెగలు
3) వెనుకబడిన తరగతులు 4) మహిళలు
ఎ) 1, 2 సరైనవి బి) 1, 2, 3 సరైనవి
సి) 3, 4 సరైనవి డి) 4 మాత్రమే సరైంది

**39.** కిందివాటిలో పంచాయతీరాజ్ సంస్థల విధి కానిది ఏది?
ఎ) ప్రజా పంపిణీ వ్యవస్థ బి) శాంతి భద్రతలు
సి) మహిళా, శిశు సంక్షేమం డి) విద్యుత్ పంపిణీ

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1–ఎ | 10–సి | 19–డి | 28–బి | 37–డి |
| 2–బి | 11–సి | 20–డి | 29–డి | 38–బి |
| 3–డి | 12–బి | 21–సి | 30–సి | 39–బి. |
| 4–ఎ | 13–డి | 22–సి | 31–ఎ | |
| 5–బి | 14–సి | 23–బి | 32–డి | |
| 6–సి | 15–డి | 24–డి | 33–సి | |
| 7–డి | 16–డి | 25–బి | 34–డి | |
| 8–బి | 17–బి | 26–ఎ | 35–సి | |
| 9–ఎ | 18–సి | 27–బి | 36–డి | |